

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డ్ రిజిస్టర్డ్

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారు చేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,

225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,

నెం. 8, గోడవున్ వీధి, జి. టి., మదరాసు.

225 Harrison Rd. Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE 8, Godown Sreet, Madras.



వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరుపోస్టు॥గోదావరి

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములులభించును

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 34 బ్రాంచీలు గలవు.

సులేఖరోదనం

కథ

వనఫూల్

['శ్రీ చక్రపాణి' అనువాదం]

సులేఖ ఏడుస్తున్నది.

అర్ధరాత్రి—బయట వెన్నెల పండి ఆరబోసినట్టుగా ఉంది. విప్పిన మల్లెపూలనించి కమ్మని వాసన వస్తోంది. ఇలాంటి స్వాప్నిక పరిసరాల మధ్య పాలమరుగులాంటి శయ్యమీద బోర్లగా పండుకుని పదహారు సంవత్సరాల తన్వి సులేఖ భోరున ఏడుస్తున్నది ఒంటరిగా! — ఇంట్లో ఎవ్వరూలేరు. వెన్నెల మాత్రం దొంగతనంగా కిటికీలోంచి ప్రవేశిస్తోంది. ప్రవేశించి ఈ బాధ పడుతున్న అశ్రుముఖిని, రూపసిని చూసి దిగ్భ్రమ చెంది ఆగినట్టుగా ఉంది. ఎందుకు ఈ రోదనం?

ప్రేమా? అయినా కావచ్చు! ఈ జ్యోత్స్నాపులకితనిశిలో సుందరషోడశి నయన పల్లవాలనించి అశ్రువులు కారడానికి కారణం ప్రేమ అయినా కావచ్చు. సులేఖ జీవితంలో ప్రేమ ఒకమాటు దొంగతనంగా ప్రవేశించాలని తొంగిచూసిందికూడా! అప్పటికి ఇంకా ఆమెకు వివాహం కాలేదు. అరుణ్ అనే యువకునిమీద ఆమెకు చాలా శ్రద్ధ ఉండేది—అదీ మనసులో. బహుశా ఈ శ్రద్ధే స్వాభావిక నియమంవల్ల ప్రేమగా పరిణమించిఉండేది—కాని సామాజిక నియమాలు దానికి అడ్డువచ్చినవి. ఈ సామాజిక నియమానుసారమే ఆమె అరుణదా మెదలో కాకుండా, విపినుడనే ఒక ఎరగని వ్యక్తి మెదలో వరమాల వేసింది.

అయితే ఈఅర్ధరాత్రిపూట జ్యోత్స్నా వేళలో అరుణదాయే మాటిమాటికీ తలపుకు వస్తూఉండవచ్చు. ఈ నిర్ణయశయ్యలో అతన్ని తలుచుకునే కామాలు ఈఅశ్రువులు నిడవడం! అయితే ఆమెది చాలా విరిసిన హృదయం—ఈ రహస్యం ఆమె అరుణదాకు అసలు చెప్పనేలేదు. చెప్పాలని ఆమె మనస్సులో కలిగిన అలజడీ, ఆందోళనా నెమ్మదిగా వివాహం అయినాక చల్లారిపోయింది కూడా.

విపినుడు అరుణదా కాదు— కాని విపినుడు విపినుడే. పక్కా అడవిమనిషి! కాని చిత్రమైనప్పటికీ సత్యమేమంటే విపినుని విపినత్వాన్ని సులేఖ ప్రేమించింది. ప్రేమించి సుఖపడిందికూడా! హఠాత్తుగా ఈ అర్ధరాత్రిపూటను ఎప్పుడో మరిచిపోయిన అరుణదా జ్ఞాపకం వచ్చి ఈమె కంటివెంట నీరు కార్చి ఉంటుందా? గతించినదాని మీదికి సులేఖమనసు ఇంతగా పోయి ఉంటుందా?

ఒకవేళ పోయినా పోయిఉండవచ్చు. స్త్రీలమనస్సు అసలు చిత్రమైంది. వాళ్ల మనస్సు ఇంకా విచిత్రమైంది. వాళ్ల విషయంలో చప్పక ఏనిర్ణయానికీ రావటం మంచిది కాదని నాఉద్దేశం. వస్తుతః స్త్రీజాతివిషయమై ఒక నిర్ణీతాభిప్రాయం కలిగిఉండడం దుస్సాహసమైనదని. ఒకస్త్రీని చూసి పందొమ్మిదీ, ఇరవైసంవత్సరాలు ఉంటాయని అనుకున్నాను—తీరా విచారించి చూస్తే ముప్పయిఆయిదుఏళ్లు అని తేలింది. ఈ లెఖ్ఖప్రకారం ఒక అమ్మాయికి 25 ఏళ్లు ఉంటాయని అనుకున్నాను—కాని ఆమెకు 15 ఏళ్ల కంటే ఒక్కనిమిషంకూడా ఎక్కువ లేదని తేలింది!

కాబట్టి స్త్రీకి సంబంధించిన ఏవిషయంలోనూ ముందు తెలివితక్కువగా మన అభిప్రాయం బయట పెట్టటం మంచిదికాదు. ఎప్పుడూ మర్యాదగా, అతి తెలివిగా తప్పకపోతూ ఉండటం మంచిది. ఇదే నేను అనుభవంమీద గ్రహించింది— అంచేతనే సులేఖరోదనవిషయమై చప్పన నే నేమీ చెప్పను. ఎందుకంటే నా కేమీ తెలియదు కాబట్టి...అందుకనే ఈయేడుపుకు ఎన్ని రకాలకారణాలు ఉండవచ్చో అవి చెప్పతాను.

అర్ధరాత్రివేళ ఒకయువతి ఒంటరిగా గదిలో పడుకుని ఎడతెగకుండా ఏడుస్తూ ఉన్నది—ఇది డిటెక్టివ్ నవలలో మొదటి పరిచ్ఛేదానికి కథావస్తువు కూడా కావచ్చు. కాని నాకు నమ్మకంగా తెలుసు, అలాంటిదేమీ కాదని. ఈవిషయంలో పాఠకపాఠకులు నిశ్చింతగా ఉండవచ్చు. నాకు తెలిసినంతవరకు విపినుడూ, సులేఖా డిటెక్టివ్ నవలకు నాయకనాయికలుగా ఉంటానికి ఎంతమాత్రమూ పనికిరారు. అంచేత ఇది వదిలిపెడదాము.

అరుణదానుకూడా వదిలిపెడితే సులేఖ ఏడుపుకు ఇంకోకారణం ఉండవచ్చని నాకు తోస్తున్నది. కొన్నాళ్లకు పూర్వం సులేఖకు సంతానం కలిగింది. కాని రెండు నెల్లకు ముందు డిప్తీరియా వచ్చి ఆపిల్లవాడు కాస్తా పోయాడు. బహుశా ఆపిల్లవాడు తలపుకువచ్చి సులేఖ మాతృహృదయం క్షుభితమవుతూ ఉండవచ్చును— ఇందులో ఆశ్చర్య మేమీ లేదు! పిల్లవాడు చనిపోయిన రెండు రోజులవరకూ సులేఖకు మూర్ఛలు వస్తూఉన్నవని కూడా నేను నమ్మకంగా జాషతీసికనుక్కున్నాను. చిరకాలము పోగట్టుకున్నదాన్ని క్షణకాలమైనా పొందాలనే వ్యాకులత కఠోరమైన మగవాళ్ల మనస్సుల్లో కూడా అప్పుడప్పుడూ కలుగుతూ ఉంటుంది. అతికోమలమైన మనస్సుగల స్త్రీలహృదయంలో ఇలాంటి కోరిక కలగడం విచిత్ర మేమీ కాదు— అస్వాభావికం అంతకన్నా కాదు. ఈ ఏడుపుకు కారణం పుత్రశోకం కావచ్చు! తప్పకుండా కావచ్చు!

కాని ఇంకో కారణంకూడా కావటానికి కలున్నది. పుత్రశోకం సంగతి చెప్పిన తర్వాతి ఈ సంగతి చెప్పుకున్నందుకు మీరు నన్ను క్షమించండి. సులేఖ ఏడవటానికి ఈ తుచ్ఛకారణంకూడా ఒకకారణం కావచ్చు! కొద్దిరోజులనించి ఆపేట సినిమాహాల్లో ఒక చిత్రం చూపిస్తున్నారు. ఆ పేటలోవాళ్లంతా, మగవాళ్లూ ఆడవాళ్లూపోయి ఆ చిత్రం చూసివచ్చారు— అంతా బాగా ఉన్నదని పొగడుతున్నారుకూడా. కాని విపిను డెంత అరసికుడంటే-సులేఖ ఎంత బ్రతిమాలినా; ఒలవంతపెట్టినా ఆమెను ఆ చిత్రంచూడటానికి తీసుకుపోలేదు. శుద్ధమైనభావాలతో వల్లకాదని చెప్పాడు. సులేఖకు బాగా వున్న ప్రతిదీ విపినుడికి కోపంతెప్పిస్తూ ఉంటుంది. ఈ విపినుడు చిత్రమైనవాడు!

కాసేపటిక్రితమే సినిమా 'లాస్ట్ షో' అయిపోయింది. సులేఖ పడకగది క్రిందినించే సినిమాకి పోయేదోవ. ప్రేక్షకులు కాసేపటిక్రితమే అల్లరిచేస్తూ మహాఉల్లాసంగా ఆ దోవను పోయారు. బహుశా అది చూసినవిమాదటే సులేఖకు సినిమాదుఃఖం కలిగినా కలిగిఉండవచ్చు. కాని ఆమె ఒంటరిగా ఎందుకు ఉంది? విపినుడు ఏమయాడు!... అతను ఇక గత్యంతరం లేక రేపటి "షో" "స్టిక్" బుక్ చెయ్యను పోలేదుకదా?

పోయినా పోయి ఉండవచ్చు! తరుణి భార్యను శాంతపరచటానికి పురుషుడు ఏమి చేసినా చెయ్యవచ్చును. విపినుడూ ఆఖరికి మనిషే కదా! అదీకాక విపినుడు సులేఖను మనసారా ప్రేమించాడు... ఈ సంగతి నేను నమ్మకంగా చెప్పగలను. ఎందుకంటే మేము- అంటే రచయితలము- ఎన్నో విషయాలు నమ్మకంగా తెలుసుకొని ఉంటాము. కాబట్టి ఈ ఏడుపు సినిమాకు సంబంధించింది అయినప్పటికీ ఆశ్చర్య మేమీ లేదు.

కాబట్టి అన్నీ సంభవమే! నిజంగా ఆలోచించినకుండికీ సులేఖరోదనానికి అన్నీ కారణాలే కావచ్చు నని నాకుతోస్తున్నది. ఇవ్వాళ్ల సాయంత్రంమటుకు సాయంత్రం ఒక చీరె అంచుదగ్గర సులేఖకూ విపినుడికీ చాలా ఘర్షణ జరిగింది. పరుషంగా మాట్లాడే పురుషులు మామూలుగా ఏమిచేస్తారో విపినుడుకూడా అదే చేశాడు. నోరు పెట్టుకుని-అంటేఅరిచి-గెలిచాడు. మృదుభాషిణులైన స్త్రీలు మామూలుగా ఏ ఉపాయంతో గెలుస్తారో బహుశా సులేఖ అదేశా అవలంబిస్తున్న దనుకుంటా—అంటే ఏడుస్తున్నది!

కారణం ఏదైనా కానీయండి- ఈ దృశ్యంమాత్రం నిస్సందేహంగా కరుణాకరమైనది! గంభీరమైన రాత్రి- ఆపైన మనోహారమైన వెన్నెల. ఈ కరుణరసానికి మకుటోద్ఘట్టనమైనది. సహృదయులైన ఏ పాఠకుడుకానీ, పాఠికకానీ అది కరుణతమమైన దృశ్యమన్నప్పటికీ నేను కాదనను. ఎందుకంటే సులేఖ యువతి. రాత్రి ఎంత గభీరమైనప్పటికీ, వెన్నెల ఎంత బాగా కాస్తున్నప్పటికీ-ఈ వేళకాని వేళను, ఒక పిల్లవాడు కానీ, ముసలమ్మ గానీ ఏడుస్తూ ఉంటే మనము ఏమాత్రమూ ద్రవించమని నమ్మకంగా చెప్పవచ్చును. పైగా విసుక్కుంటాము.

కాని సులేఖ యువతి. అంచేతనే నా మనస్సు ద్రవిస్తున్నది. పైగా సులేఖ ఏడుపుకు కారణం కనుక్కునేంతవరకూ నాకు స్వస్థత చిక్కడం లేదని కూడా నేను ఒప్పుకుంటున్నాను. అసలు అరుణదాను కలిసి చూసాకపోయినా కావ్యంకూడా ఒకటి రాసి పారవేద్దా మనుకున్నాను. "ఎందుకు రాయకూడదూ? ఇలాంటి వెన్నెల రాత్రిలో, కిళోరావస్థలో ఎప్పుడో అరవిచ్చిన ప్రేమప్రసూనము, పూర్తిగా విచ్చకూడదా? అరుగో దూరాన పాలపిట్ట గొంతు చించుకుంటూ అరుస్తున్నది! ఎదురుగా ఉన్నతోటలో కేరాణి విచ్చింది.—ఎటు చూసినా వెన్నెల! ఇలాంటి దుర్లభమైన ఘడియలో అరుణదా తలపుకు రావడం అసంభవమా?- లేక అపరాధమా?" అని మనసులో అనుకున్నాను.

నా మనసులోని ఉపన్యాసాన్ని కట్టిపెట్టిస్తూ హఠాత్తుగా విపినుడు తలుపుతెరుచుకు వచ్చాడు. ముఖాన నిరాశా చిహ్నాలు. సినిమాటిక్కెట్లు దొరకకపోవచ్చు బహుశా! కాని, ఇదేమిటి?

"పంటినొప్పి తగ్గిందా?" అని అడిగాడు విపినుడు.

"ఊహుం! ఇంకా బివ్వుమని పీకుతున్నది."

"ఐతే ఈ పొట్లం తిను. డాక్టరుగారు రేపు పొద్దున వస్తానని చెప్పారు... ఏడ్చి ఏం లాభం! ఇది తింటే అదే తగ్గిపోతుంది. నామాట విని, తిను!"

వెన్నెలతరగ మందహాసం చేస్తున్నది.

చూశారా?—నేను చెప్పలా-అన్నీ సంభవమేనని.

గ్రహస్థితి

రవి, బుధులు (కన్య), కుజ, శుక్రులు (తుల), గురువు (సింహం), శని (మిథునం), చంద్రుడు (మిథున, కటక, సింహాల్లో),.

పట్టు, వస్త్రి జారిల్లా, నూలు, వస్త్రాలు

జారిల్లా స్పెక్యులేషన్ ప్రోత్సాహకరము కాదు. నూలూ, వస్త్రాలూ క్రయవిక్రయముకూడా మందంగానే యుంటవి.

వెండి – బంగారాలు

బంగారు స్వల్ప వారతో చలామణీ నిలియుంటుంది. వెండి 9 కొనడం లాభకరం. క్రమేణా చలామణీ హెచ్చుకుంది.

వాటాలు

చలామణీ 9-10 లో ప్రోత్సాహంపొంది 11 నుండి క్రమేణా చలామణీ తగ్గుతుంది.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు నిలిచియుంటవి. పప్పులు కొని దాచుకోవడం ఉత్తమం. క్రమేణా కసాలా హెచ్చుతుంది. వేరుశనగలూ, ఆవిసె, ఆముదము (కూసెదిమసులు) క్రమేణా ధర తగ్గే సూచనలే యున్నవి. మసాలావస్తువులు నిలిచియుంటవి.

ముహూర్తములు

9 సోమ. పునర్వసు క్రొత్త వస్త్రములు ధరించుటకూ, వ్యవసాయ ప్రారంభానికీ, ఔషధసేవకూ అనుకూలం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో కార్యక్రమం 9 తర్వాత అనుకున్నట్లు సాగదు. కుటుంబ, ఆర్థికపరిస్థితులకూడా వెనుకబడుతవి. ప్రయాణం 10, 11 ల్లో శ్రమతో కాని సాగదు. ఉద్యోగ నౌకరీలు యథాతథంగా ఉంటవి. కాని పై అధికారులకు మీ పలలో నచ్చడం చేత అభిమానం సంపాదిస్తారు. వ్యాపార స్పెక్యులేషన్‌లలో జాగ్రత్త అవసరం, పారస్వతయత్నం, ముఖ్యమైన వ్రాతలూ ఆపడం మంచిది.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 2 పాదాలు)

ఈ వారంలో శ్రమకోర్చినైనా ముఖ్య కార్యక్రమాన్ని 11 సాయంత్రానికి ముగించడం మంచిది. ప్రయాణం వారాంతంలో లాభకరం. నూతనయత్నం, పరిష్కారాలూ, కోర్టు వ్యవహార రాజీలూ 10, 11 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. వ్యాపారంలో అత్యంతం జాగ్రత్తఅవసరం అని కుజవీక్షణం సూచిస్తుంది. కుటుంబంలో భార్యాబిడ్డల ఆరోగ్యం ప్రోత్సాహకరం కాదు 11 శుభవార్త. 13 శ్రమ, యత్న భంగం.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 10-11 లలో తప్ప మీ ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేరుతుంది. కుటుంబంలో అనారోగ్యపరిస్థితులు చక్కబడుతవి. ప్రయాణపరిష్కారాలూ, ముఖ్యమైనవ్రాతలూ, పారస్వతయత్నం ప్రస్తుతం ఆపండి. ఆర్థికవత్తిడి కొంతతగులుతుంది కాని సర్దుకోగలుగుతారు. వారాంతంలో శుభవార్త, ప్రయత్నలాభం.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 10-11 లలో తప్ప కృషి ఉద్యమాలు అంత అనుకూలంగా నడిచే సూచనలు లేవు. చతుర్థపంచమాధిపతుల స్థితి సుఖభంగానికి కారణం కావచ్చు. ప్రయాణ పరిష్కారాలు, పారస్వత్రప్రయత్నం, వ్రాతలూ 11 లోపుగా ముగించండి. 13-14 ఆరోగ్యభంగం. 10 శుభవార్త.

సింహం (మఘ. పుబ్బ. ఉత్తర 1 పాదం)

ఈవారంలో 11 వరకూ మీవృత్తివ్యాపార ఉద్యమాల్లో అడుగడుక్కూ ఆటంకాలూ, కాలయాపనా కలుగుతుంది. వారాంతంలో నూతనయత్నం, వ్రాతలూ, పరిష్కారాలూ అనుకూలం అవుతవి. ఇరుగుపొరుగులవల్ల మనోజుగుప్పకు కారణాలు కలుగవచ్చు. క్రొత్తపెట్టుబడులతో వ్యాపారాలు ఆపడం మంచిది.

కన్య (ఉత్తర. 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలోకూడా మీగ్రహస్థితి అంత ప్రోత్సాహకరం కాదు. వ్యయం లోగురువూ, ద్వితీయంలో కుజుడూ ప్రయత్నభంగం కలిగిస్తారు. ప్రయాణం, వ్రాతలూ, నూతన యత్నం, 11 వరకు మంచిఫలితం ఇవ్వగలవు. బిడ్డలకు ఆరోగ్యం తగ్గడానికీ, మనస్సులో ఆలోచనలవల్ల భారం హెచ్చడానికీ వీలుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి. విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 8-9 ల్లో మనస్తాపంవల్లా, కుటుంబ సమాజకార్యాలకు తీరికలేకా కార్యక్రమం కొంత వెనుకపడినా వారాంతంలోపుగా ముగించగలుగుతారు. ద్వితీయలగ్నాధిపతుల లగ్నసితివల్ల గగన సౌధాలు నిర్మించడం, అపూర్వ స్వప్నదర్శనం కలిగిస్తుంది. ప్రయాణం, పారస్వతయత్నం 12, 13, 14 ల్లో లాభకరం. మిత్రులవల్ల ఆనందం కలుగుతుంది.

వృశ్చికం (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో లగ్నాధిపతి వ్యయాధిపతితో చేరి వ్యయంలోఉన్నా ఆరోగ్య, కుటుంబ, ఆర్థికపరిస్థితుల్లో స్వల్ప అనుకూల మార్పులు కలుగుతవి. 11 వరకూ వృత్తిఉద్యమాల్లో శ్రద్ధముండదు. శ్రమతో కాని కార్యక్రమం నడువదు. 12, 13, 14 ల్లో శ్రమకలిగినా ఫలితం అందుతుంది. ప్రయాణపరిష్కారాలూ, వ్రాతలూ లాభకరం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో గ్రహబలం అనుకూలంగా ఉన్నా మీ ఊహలను కార్యక్రమంలో ఉంచడానికి సాహసించలేరు. ఆర్థికంగా కొంతవత్తిడితగులుతుంది, ప్రయాణంవల్ల శ్రమా, స్పెక్యులేషనులో పొరపాట్లూ కలుగవచ్చు. నమ్మిన మిత్రులవల్ల కొంత గౌరవభంగం కలుగవచ్చు. విలాసవిహారాలకు వృథాఖర్చులు చేస్తారు.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో వృత్తి, ఉద్యోగ, ఉద్యమాలు అంత ప్రోత్సాహకరంగా నడిచే సూచనలు లేవు. క్రమపడియైనా కార్యక్రమం 12 లోపలనే ముగించడం అవసరం. ప్రయాణం, వ్రాతలూ, రాజీవ్యవహారాలూ 10, 11 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. 8, 9 స్పెక్యులేషన్‌లోలికి పోవద్దు. 10 శుభవార్త, 13 ఆరోగ్యభంగం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో 8, 9 లలోతప్ప మీ ముఖ్య కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిపోతుంది. ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు క్రమేణా ప్రోత్సాహకరంగా ఉంటవి. ప్రయాణపరిష్కారాలూ, కోర్టువ్యవహారరాజీలూ 10 నుంచి మంచిఫలితం ఇవ్వగలవు. గొప్పవారి సందర్శనం కలుగవచ్చు. వారాంతంలో శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర, 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో 11 వరకూ శ్రమా, పట్టుదలా చూపుంటే కార్యక్రమం అనుకున్నట్లు సాగదు. శని దశమదృష్టి మీమనోధైర్యాన్ని పరీక్షించేరోజు లివి వ్యాపారాదుల్లో స్పెక్యులేషనులో ప్రవేశించడం మంచిదికాదు. నమ్మినమిత్రులు చాటుగా మీ అభివృద్ధి ప్రయత్నాలకు భంగం కలిగిస్తారు. ప్రయాణం ఆపండి. పరిష్కారాలూ, నూతన యత్నం 12, 13, 14 ల్లో లాభకరం.

అన్నిదగ్గులు ఉబ్బసమునకు ఆయాసమునకు

కార్టికర్

దివ్యమైనది

గిరిజా కంపెనీ, రాజమండ్రి.

లక్ష్మీ బ్రాండు (అత్తరు)

భ్రమ అత్తరు అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును

ఆమర్ చంద్ శోభాచంద్, P. T. Madras

బహిష్టు నిలిచి పోయిన డా॥ ఖాన్ గారి "త్రి నాట్" మాత్రలతో తప్పక బహిష్టు సక్రమముగా అగును. నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0

వైద్యసలహాకు వ్రాయుడు

B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T, No, 21343)

నరములపటుత్వమునకు మెహతాకంపెనీవారి

భాస్వర తైలము

(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO., Chemists & Druggists, 250 China Bazar, MADRAS

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మాయొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లవల్ల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటిపైనను, బుడ్లపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్స్

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెని, 113, వైయప్పనాయకన్ వీధి, పి.టి

వీరరత్న (నెం. 2) తైలము

దీనిని జననేంద్రియముపైన దుర్దినయెడల, దౌర్బల్యమునందలి, అనేక దురభ్యాసముల వలనను జననేంద్రియము దార్ఢ్యము తప్పి బలహీనమైపోవుట, దీనివలన వీర్యము నరముల దౌర్బల్యము, నపుంసకత్వము, మొదలయినవాటిని శీఘ్రముగా నివారించి, నరములకు బలమును కలిగించి సంసారమున ఉత్సాహ మొసగును, వేయి మాటలవలన లాభమే మి ఉపయోగమే నిజమయిన దృష్టాంతము, దీనివలన గాయములు, పుండ్లు ఏర్పడవు.

వెల సీసా 1-8 రూ, 1-8-0. పోస్టేజి చేరు.

వీరరత్న ఫార్మసీ, 20, గైనీబజారు, స్క్వేర్టౌన్, బెంగుళూరు సిటీ.

TONSO - CURE (Regd.)

(ఆపరేషన్ అవసరములేదు.)

కళ్లగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును పాడుచేసుకొనుచున్నారు. టాన్సిల్సు అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి పొడుపదార్థములు లోనికి చొరకుండ చేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యమువలన వృద్ధిపొందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిపొందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిపొందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుపురిచ్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మశీ, రాబర్టుసన్ పేట, మచిలీపట్నం.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోటు.